# నర్గీస్

## -మున్నారాజ్

సూర్య భగవానుడి ఆగమనానికి సూచనగా తూర్పు ఎర్రబడి ఉంది.

'అల్లాహో అక్బర్-అల్లాహో అక్బర్

..........................

..........లా ఇలాహ

'అజా' ఎంతో శ్రావ్యంగా విన్పిస్తున్నది. ఫజర్‌నమాజ్‌కు రండని పిలిచే మధురమైన ఆరాగాలాపన, అందులోని శ్రవణానందమైన లయ మనస్సుకు హాయిని, తాదాత్మ్యతను కల్గిస్తున్నది. విన్నవాళ్ళు ఆ గానంలో లీనమై తన్మయంతో అల్లానుస్మరించాల్సిందే.

నిద్రిస్తున్న నర్గీస్ విసుగ్గా లేచి కిటికీ తలుపులు ధడేలున మూసి తలనిండా దుప్పటి కప్పుకుంది.

ఎంత మార్పు!

సంవత్సరం క్రితం వరకు అజా చెవులకు సోకితే చాలు వెంటనే కరిగిపోయేది. లేచినిలబడి, చీరకొంగును తలనిండుగా కప్పుకుని, భయభక్తులతో అజా అయ్యేంతవరకు మౌనంగా నిలుచునే ఉండేది. ఆ సమయంలో చూపరులకు దేవదూతలా కన్పించేది.

పైనుంచి దుప్పటి కప్పుకున్నంతమాత్రాన నిద్రపడుతుందా? అసహనంగా అటూ ఇటూ మసలుతూనే ఉంది. కంటినిండా నిద్రించి ఎన్నో దినాల యింది పాపం. ఆలోచనలు ఆగితే కదా నిద్రపట్టేది. మంచం మీదినుంచి భారంగాలేచి పెరట్లోకి వచ్చింది. కళ్ళులోనికి పీక్కుపోయి, ముఖం ఆలోచనల్లో ఆందోళనల వేడికి కాగినట్లుంది.

చకచక ఇంటిపనులు చేసుకుంటున్న ఆమె కూతుర్లు తల్లినిచూసి 'ఆదాబ్ అమ్మిజాన్' తలలను వంచి, కుడి అరచేతులను కిందికి మీదికీ ఊపుతూ యాంత్రికంగా నమస్కరించారు.

నర్గీస్ ప్రతి నమస్కారం చేయలేదు. రోజూ తను, తన బిడ్డలు పరస్పరం నమస్కరించుకోవటం కొంతకాలంనుంచి ఆమెకు నచ్చటం లేదు. అలా అని బిడ్డలకు చెప్పలేదు.

చిన్నబిడ్డ ఫారూఖీమంజన్ డబ్బాతెచ్చి తల్లి చేతికిచ్చింది. నల్లటి పండ్లపొడిని రుద్దుకుంటూ, అటూ ఇటూ తిరుగుతూ, ఆమె తన గత జీవితాన్ని తవ్వుకోసాగింది. కొన్ని రోజులుగా గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవటం, తరచి తరచి విచారణ చేయటం బాగా అలవాటైంది.

మహమ్మదీయ మతఛాందస కుటుంబంలోని పదిమంది సంతానంలో నర్గీస్ ఒకతె. పుట్టినూరు మరీ పల్లెగాదు, అలాగని పెద్దపట్నమూ గాదు. ఓ మోస్తరుగా ఉండే మధ్యస్తం. తండ్రి అదాలత్‌లో టైపిస్టు. అల్లా విశ్వాసి. భోజన సమస్యలేదుగాని, ఆర్థికంగా అంత ఉన్నవాళ్ళుకారు. ఉర్దూ మీడియంలో స్కూల్ ఫైనల్ పూర్తిచేసింది. నర్గీస్ పెండ్లి తన ఇరవయ్యో ఏట అయింది. వివాహం అనంతరం తన జీవితం ఓ ఇరవై సంవత్సరాలు సాఫీగానే సాగింది. కాకుంటే ఎనమండుగురు ఆడకూతుర్లకు తల్లయింది.

తనకు కష్టాలు తన తండ్రి వృద్ధాప్యపు మరణం నుంచి మొదలయ్యాయి. ఆడపిల్లల ఎదుగుదలతోపాటు భర్తను క్రమేపి ఆక్రమించుకుంటున్న భయం రక్కసిని ఎవరూ పసిగట్టలేదు. అతనికి రాత్రిళ్ళు నిద్రపట్టక పోయేది. చదువులు.... పెళ్ళిళ్ళు.... పురుళ్ళు.... అతని ఆలోచనలు ఎప్పుడూ వాటిచుట్టే పరిభ్రమించేవి. అతగాణ్ణి భరించలేని స్థితికి చేర్చాయి. అంతే ఒక శుక్రవారం జుమ్మేకినమాజ్ చదివి క్షమించమని అల్లాను దువాచేసి, కత్తితో మెడనరం కోసుకుని, అల్లాదగ్గరికే చేరిపోయాడు. నర్గీస్ అంతమంది ఆడపిల్లలతో మిగిలిపోయింది. ఆమె పరిస్థితి సముద్రాన్నే చూడని పసిపిల్లను పడవలో ఎక్కించుకుని, మధ్యకు తీసుకుపోయి, నీళ్ళలో తోసేసి వెళ్ళిపోయినట్లుంది. నర్గీస్ పరిస్థితి తల్లిపేగు సంబంధం తప్పించుకుని పారిపోయేంత బలహీనంకాదు కద. అసలు అమ్మే కద నిజం. అయ్య కేవలం నమ్మకమే గదా!

తండ్రి భర్తల మరణాలకంటే, పెళ్ళిళ్ళకు ఎదుగుతున్న బిడ్డల భాద్యత కంటే, నాల్గుపదుల వయస్సులో జీవితపు అ, ఆ లు దిద్దవలసి రావటం విషాదం.

సంస్కృతి, మతం, ఆర్థికం, తండ్రి, భర్త అన్నీ కలసి తనను ఇంతకాలం చీకట్లో బంధించి ఉంచాయి. ఆ గాఢాంధకారమే జీవితమనే భ్రాంతిలో తను ఉండిపోయింది. భర్త ఆత్మహత్యానంతరం, కఠినాతికఠినమైన జీవితం నర్గీస్‌ను లాగిపెట్టి ఒకే ఒక్క తన్ను బలంగా తన్నింది. ఒక్కదెబ్బకే కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులాంటి ప్రపంచకాంతిలో వచ్చిపడింది. చీకటికళ్ళకు వెలుగు జీవితం అలవాటు లేనందున, ఒడ్డునపడ్డ చేపపిల్ల మాదిరి కొంతకాలం గిలగిల కొట్టుకుంది. బయటి ప్రపంచమే పరిచయం లేదాయె మరి!

యూనియన్ పుణ్యమా అని భర్త ఉద్యోగం దక్కింది, కాని కష్టాలు కడతేరలేదు. ఉర్దూ మీడియం చదువులో ఎంతో కష్టంలో నేర్చుకున్న ఎ, బి, సి, డి లను సంసార జీవితం ఎప్పుడో మింగేసింది. వివాహితులకు కెరీరే లేకపోవటం ఎంత విషాదం. ఆఫీసుకు వెళ్ళిన నర్గీస్‌కు ఫైళ్ళతో, పురుషులతో కలసి పని చేయాల్సి వచ్చింది. అంతదాకా మగవాళ్ళతో మాట్లాడిందే లేకపోయే! పెరట్లో పదిలంగా మృగరాజులకు దూరంగా

పెంచుకున్న జింకపిల్లను దట్టమైన నట్టడవిలో వదలినట్లయింది.

సూర్యుడు నెత్తిమీదికి ఎగబాకుతున్నాడు. నర్గీస్ ఆఫీసుకు బయలుదేరింది. సన్నటిగల్లీలు, ఇరుకిరుకు సందులు దాటుకుంటూ, యధేచ్ఛగా సంచరిస్తున్న వరాహాలకు దూరంగా జరుక్కుంటూ మెయిన్‌రోడ్డు ఎక్కింది. బుర్రు బుర్రు మని ఆటోలు, స్కూటర్లు, బస్సులు వాటి ఇష్టానుసారం రణగొణధ్వనులు చేసుకొంటూ వేగంగా అటిటు ఉరుకుతున్నాయి. సందుగొందుల్లో





"కమల నన్ను ప్రేమిస్తుందంటావా?" అడిగాడు శ్రీనివాస్.

"తప్పకుండా ప్రేమిస్తుంది. నిన్నొకడిని ఎందుకు వదులుతుంది" అన్నాడు సురేష్.

* * *

గ్రామీణ సంస్కృతి, చౌరస్తాల్లో పట్టణ నాగరికత ఈ వరంగల్ హన్మకొండల ప్రత్యేకత. నర్గీస్ బస్టాపులో లోకల్ కోసం ఎదురు చూస్తోంది. ఆమె ముందొచ్చి ఒక స్కూటరు ఆగింది.

'ఆఫీసుకేనా? రా, ఎక్కు' సహోద్యోగిని స్వరూప నర్గీస్ తోడబడింది. 'మీ...మీ... మీరు వెళ్ళండి. ఒకరి కోసం ఎదురు చూస్తున్నాను. వారిని కలసి బస్సులో వస్తాను' అబద్ధమాడింది. స్వరూప నవ్వుతూ 'ఇంతకుముందు కూడా రెండుమూడుసార్లు ఇదేమాటన్నావు. ఇంకో అబద్ధం మార్చు. నిన్ను పడేస్తానని నీకు భయం కదూ?' అని బిగ్గరగా నవ్వుకుంటూ బండిని ముందుకు ఉరికించింది. నర్గీస్ మొఖం చిన్నబోయింది. ఇక ఆ దినమంతా స్వరూప అన్నమాటలు, ఆమె నవ్వినవ్వు తనను వెంటాడుతూ ఉంటాయి. మనస్తాపానికి గురిచేస్తూ ఉంటాయి. తీవ్ర అవమానం జరిగినట్లుగా మదన పడిపోతూ ఉంటుంది. చిన్న విషయాన్ని కూడా భూతద్దంలో చూసి ఏవేవో ఊహించుకుని ఆవేదన చెందటం ఆమెకు అలవాటై పోయింది.

స్కూటరు ఎక్కకపోవటానికి అసలు కారణం వేరు. ఎలా ఎక్కి, ఎక్కడ పట్టుకుని కూర్చోవాలో తెలియక పోవటం ఒక కారణమైదే, మనుషులతో కలవటానికి తెలియని జంకు ఇంకో కారణం.

తన భర్తకు కూడా స్కూటరుండేది. అదీ తన తండ్రే ఏదో ఒక రంజాన్‌కు కానుకగా ఇచ్చిందే. కాని ఏనాడూ అతనూ ఆమెను ఎక్కించుకుని తిప్పలేదు.

బస్సొచ్చింది. వరంగల్‌నుంచి హన్మకొండకు అరగంట ప్రయాణం. గాంధీ దవాఖాన.... సెంట్రల్ జైలు.... మెడికల్ కాలేజి దాటి బస్సు హన్మకొండలోకి ప్రవేశించింది. నర్గీస్ కిటికీలోనుంచి బయటి దృశ్యం చూసి విస్మయపోయింది.

రైలు పెట్టెల మాదిరి ఒకదాని వెనుక ఒకటిగా అసంఖ్యాకమైన గూడు బండ్లు–కుంకుమ పులిమిన ఎడ్లు ఛెంగు ఛెంగున ఉరుకుతుంటే మువ్వల సవ్వడి మనోహరంగా వినిపిస్తుండగా సమ్మక్క జాతరకు మేడారం వైపు సాగిపోతున్నాయి.

గూడు బండ్లు నర్గీస్‌ను తన బాల్యంలోకి తీసుకెళ్ళాయి. వెనుకముందు పరదాలు కట్టిన గూడు బండొకటి ప్రతిరోజు ఉదయాన్నే వచ్చి నర్గీస్ ఇంటి ముందాగేది. ఆ వాడలోని మహమ్మదీయ ఆడపిల్లలంతా బుడంకాయల్లా బుడబుడవచ్చి బండ్లో కూర్చునే వారు ముఖాలు పసితనపు అమాయకత్వ ఛాయతో నెత్తిన చున్నీలు కప్పకుని, ఛక్ ఛక్ మని మెరిసే షట్‌సల్వార్ దుస్తుల్లో పిల్ల ఏంజెల్స్‌లా ఉండేవారు. వాళ్ళందరినీ మసీదులో **దింపి**, కొంతసేపు అరబ్బీ నేర్చుకున్నాక, ఉర్దూ మీడియం స్కూల్లో దింపి, స్కూలయాక తిరిగి ఇండ్లలో దింపటం ఆ ఒంటెద్దుగూడు బండి పని. నర్గీస్ పరదాసందుల్లోనుంచి ఇండ్లను, మనషులను చూస్తుండేది. వందిని సమీపంగా చూడాలని, మాట్లాడాలని, కలసి ఆరుబయట మైదానాల్లో విహరించాలని తెగ ఉబలాటపడేది. కాని బండి రంధ్రాల్లోనుంచి బయటకు చూసినందుకే తండ్రిచేత ఒకసారి దెబ్బలు తిన్నది. తన బాల్యమంతా–ఇల్లు–గూడుబండి–మశీదు–అర్థంకాని అరబ్బీలో ఖురాను పఠనం–లతోనే కుదించబడింది.

తన స్టాప్‌లో బస్సు ఆగేసరికి తూలిపడబోయి, తమాయించుకుని నిలబడి, స్మృతుల్లోని బాల్యంనుంచి బయటపడి, బస్సుదిగింది. చిన్నతనం నుంచి మనుషుల్లో కలవక పోవటం, బయటి సమాజంలో తిరగకపోవటం వలన మనుషులు మానసికంగా ఎంత వెనుకబడి ఉంటారో నర్గీస్‌కు అనుభవ పూర్వకంగా ఇప్పడిప్పడే అవగత మౌతున్నది.

నర్గీస్ ఆఫీసు ప్రాంగణంలోకి అడుగుపెట్టింది. అంతే తన గుండె లబ లబ కొట్టుకోవటం మొదలైంది. అధికారి గది చేరుకుని, అటెండెన్సు రిజిష్టరులో సంతకం చేసి సీట్లో కూలబడే వరకు ఆ దడ ఆగదు. నౌకరెక్కి ఏడాది కావస్తున్నా ఆ గుండెదడ తగ్గించుకోలేకపోతున్నది. ఆఫీసరుకు విష్ చేయాలని ఎన్నిసార్లు అనుకుందో. భయంతో చెయ్యిపైకి లేవందే! తండ్రి, భర్తల మాదిరే ఆఫీసరు కూడ గంభీరంగా ఉండి, ఏదో ఒకటి అధికార స్వరంతో చెప్తుంటాడు.

భయం భయంగా సంతకం చేసి వెనుతిరుగుతుండగా 'ఎన్నిసార్లు చెప్పాలి మీకు? సిన్నటి పనిలో అన్నీ తప్పులే. ఈజ్ ఎక్కడ పెట్టాలో వజ్ ఎక్కడ పెట్టాలో ఇంతదాకా తెలియకపోయె! చిన్న చిన్న పదాలకు కూడా కరక్టు స్పెలింగ్‌లు వ్రాయకపోతే ఎలా? అయినా మిమ్మల్ని అని ప్ర....' కోపం నిండిన గొంతుతో ఇంకేదో అనబోతుండగా 'మే ఐ కమిన్ సర్?' ఒకమ్మాయి గొంతు విన్పించింది.

'యస్ కమిన్.'

'గుడ్ మాణింగ్ సర్! అయామ్ పార్వతి, న్యూ ఎపాయింటీ ఇన్ యువర్ ఆఫీస్. దిసీజ్ మై యమ్.ఎ. సర్టిఫికేట్స్ ఎండ్ ఎపాయింట్‌మెంట్ ఆర్డర్స్. ఎండ్.....' అధికారి ముఖంలోకి సూటిగా చూస్తూ ఆ అమ్మాయి ఇంగ్లీషులో గలగల మాట్లాడేస్తుంది. ఆ మాటల్లో వినయంతో కూడిన అథెంటిసిటీ ఉంది. అధికారి లేచినిలబడి కూర్చోమని ఆ అమ్మాయికి కుర్చీ చూపించాడు. ఠీవిగా కుర్చీలో కూర్చొని అధికారిని తెల్లకాగితం అడిగితీసుకుని చకచక జాయినింగ్ రిపోర్టు వ్రాస్తూనే ఉంది.

అక్కడే నిలబడి ఉన్న నర్గీస్ కళ్ళముందటి ఆ సన్నివేశాన్ని, వారి సంభాషణను, ఆ అమ్మాయిలోని నిర్భయత్వాన్ని, ఆత్మ విశ్వాసాన్ని ఎంతో విస్మయంగా చూస్తున్నది.

'ఏమిటి... నోరెల్లబెట్టి అలా చూస్తారు? మీరిక వెళ్ళవచ్చు. తప్పులే కుండా జాగ్రత్తగా పనిచేయండి' అధికార దర్పంతో అన్నాడు. ఆఫీసరు ఛాంబరునుంచి ఎలా వచ్చిసీట్లో కూర్చుందో తనకే తెలియదు.

తన జాయినింగ్ గుర్తొచ్చింది. బొట బొట మని కన్నీళ్ళు రాలాయి. 'పొమ్మ...పో! లోనికి పోవటానికే అంతవణుకైతే ఎట్లా? ఆర్డరు కాగితం చూపించు.. అన్నీ ఆయనే చూసుకుంటాడు' అధికారి గది ముందు దీనంగా నిలబడ్డ నర్గీస్‌మీద, ప్యూను అమితంగా జాలి కురిపిస్తూ అన్నాడు. గుండె చిక్క బట్టుకుని భయం భయంగా లోనికి నడిచి, అధికారి ముందు నిలబడింది.

'యస్ వాట్ కెన్ ఐ డు ఫర్ యు?'

'.....'నోట్లోనుంచి మాటలు రానిశ్శబ్దం.

'ఎవర్నువ్వు? ఏం కావాలి? మాట్లాడవేం?' కొంచెం గట్టిగా అన్నాడు.

పులి ముందు లేడి నిల్చున్నట్లు నిల్చుని ఉంది.

'ఫైళ్ళు పట్టుకుని లోనికి దయచేసిన ప్యూను ఆమెకు దేవుడిలా కనిపించాడు.

'సార్! ఈవిడ... ఆత్మహత్య చేసుకున్న మన ఫిషయల్ భార్య. హెడ్ ఆఫీసు వాళ్ళు కంపాషినేట్ ఎపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఇదిగోండి

## పల్లెకల

పొద్దు 'అంబా' అని అరిస్తే మేల్కొచ్చింది
చిన్నప్పటి తిరిగిన జాడల్ని
ఆడిన మైదానాల్నీ మననం చేసుకుంటే
పేరట్లో ఇరగగాసిన రేగుపళ్ల స్నేహం-

పల్లె నన్ను విడిచిందో
నేను పల్లెను విడిచానో గాని
తల్లి నుండి పిల్లను వేరు చేసిన రాక్షసత్వం కనిపిస్తుంది

పల్లె పరిమళిస్తున్న మట్టి పూవు
శ్వాసనిండా పత్రహరితాన్ని పరుస్తుంది
సాయంత్రం ఇంటికి వస్తున్న
గేదెల అడుగుల్లో చంద్రవంకల్ని చూపెడుతుంది
గుంపుతో గూటికి వస్తున్న
గగన వాకిట్లో ముగ్గుల్ని చూపెడుతుంది
ఆకాశాన్ని భూమినీ ఒకటిగా చేస్తుంది

ఎండల్లో ఈదులాడినా
చినుకుల్లో చిందులాడినా
గుడిసెల్లోంచి పొగ గువ్వగువ్వన పైకి వచ్చినట్టుండేది
గూట్లో నుండి పక్షి రెక్క బయటకు తెరుచుకున్నట్టుండేది
గుబురుపిట్టల్లాగా ఎన్నెన్ని కబుర్లో
–

ఇప్పుడు
అజ్మీర్ కలాకాన్ తింటున్నా
అప్పటి లేత మర్రాకు మీది పరమాన్నపు రుచి రాదేం?
ఎండిన గడ్డిలో ఉడికించిన అప్పటి కుడుములేవి?
పట్టణపు పట్టాభిషేకంలో
బురద పాట్లేవి? వరి వాట్లేవి?
కప్పల బెకబెకలు లేవు. కీచురాళ్ల అలారం లేదు
ఇక్కడ
పట్టణం అందమైన ఒక పాము
అక్కడ పల్లె కష్టపడే ఒక చీమ
పల్లె చీమకు పట్టణ పడగకు ఎన్నడూ వైరమే!
పుట్టలోకి చీమలు చొరబడితే
పాము పడగవిప్పినా ఫలితం ఉండదు
అందుకే
చీమల్ని రానీయకుండా పాము జాగ్రత్తపడుతుంది
అయినా
పామును బలిగొనటానికి
చీమలు సమాయత్తమవుతూనే ఉన్నాయి

–కందుకూరి శ్రీరాములు

ఆర్డరు' అని వణుకుతున్న నర్గీస్ చేతిలోని కాగితాన్ని తీసుకుని అధికారికి అందించాడు.

'ఓ.... ఐసీ... జాయినింగ్ రిపోర్టు వ్రాసివ్వండి.' తలెత్తకుండానే అని ఏదో వ్రాసుకుంటున్నాడు.

పులిపంజా విసిరినట్లు, ఇంకా భయపడిపోయింది. ఎ బి సి డి లే రాని తను జాయినింగ్ రిపోర్టు ఎలా వ్రాయగలదు? ప్యూను సంజ్ఞతో అతనెనుకే బయటకు నడిచింది.

అతనే ఎక్కడి నుంచో తెల్లకాగితం తెచ్చిచ్చి 'వ్రాయండి' అన్నాడు. ఎ... ఎప్పుడో చదివిన చదువు పదాలు గుర్తుకు రావటం లేదు. ఏడుపొచ్చేట్లున్నది నర్గీస్‌కు. ఏమనుకున్నాడో, అతనే ఏదో బరికి, కాగితం చేతిలో పెట్టి తిరిగిలోనికి పంపాడు. 'నర్గీస్... నర్గీస్...' వీపుమీద చరిచింది కొలీగ్ స్వరూప- ఉలిక్కిపడి, వర్తమానంలోకి వచ్చింది. వెంటనే కళ్ళుతుడుచుకుంది. బురఖాలో ఉంది కాబట్టి ఏడుపుముఖం స్వరూపకు కనిపించలేదు.

మంట రంగులోనున్న సూర్యుడు పశ్చిమ దిక్కున ఎత్తటి భవనాల మాటున కుంగిపోతున్న దృశ్యాన్ని చూసుకుంటూ ఆఫీసునుంచి ఇంటికి పోవటానికి బస్టాపు చేరుకుంది నర్గీస్. కిటకిట లాడుతున్న జనంతో బస్సొచ్చి స్టాపులో ఆగకుండా కొంచెం ముందాగింది. నర్గీస్ నాలుగడుగులు వేసిందో లేదో అది కదిలింది. ఇక అందుకో లేననుకుని తను ఆగిపోయింది. నర్గీస్ వయస్సు ఉన్న ఒకామె ఉరుక్కుంటూపోయి ఆ రన్నింగ్ బస్సును ఎక్కింది. 'సన్నగా రివటలా ఉండి, చుట్టూ జనం చూస్తారన్న బిడియం లేకుండా, జింకలా ఎంత చురుకుగా ఉరికిందామె!' తనలో తను అనుకుంది నర్గీస్.

ఒకసారి పరిశీలనగా తన దేహాన్ని చూసుకుంది.

ఎక్కడా ఒంపుల్లేకుండా పీపా మాదిరుంది.

'వెంట వెంటనే ఒకదానివెనుక ఒకటిగా ఎనిమిది కాన్పులు జరిగాయి. అదృష్టం కొద్దీ గర్భసంచి దెబ్బతిన్నందున తీసేయాల్సి వచ్చి తీసేసారు. కాని, లేకుంటే ఇంకెన్ని ప్రసవ నరకాలు అనుభవించాల్సి వచ్చేదో. ఆవిధంగా పడకగదుల్లో, లేబర్ రూముల్లో గుల్లగుల్లయిన శరీరం పీపామాదిరో రూళ్ళకర్ర మాదిరోకాక ఒంపుసొంపులున్న శిల్పం మాదిరి ఎలా ఉండి ఛస్తుంది ?' ఎంతో కసిగా తనను తను ప్రశ్నించుకుంది.

తరువాత వచ్చిన బస్సులో ఎక్కింది. కొంతదూరం పోయిందో లేదో ట్రాఫిక్ జామ్ ఎవరిదో పెళ్ళి జులుస్ ఎదురుగా వస్తోంది. జులాయిల్లా కనిపించే పోరగాండ్లు చేతుల్లో కత్తులు పట్టుకుని వెర్రి ఆవేశంతో చిందు లేస్తున్నారు. నర్గీస్‌కు గుంపును చూస్తే చాలు భయం. తలతిప్పకుని కళ్ళు మూసుకుంది. వినిపిస్తున్న బాండు చప్పుడు తన ఆలోచనలను పెళ్ళినాడు తన తండ్రి భర్తతో అన్నమాటలను గుర్తు చేసాయి.

'దేఖోబేటా! బిడ్డను సైతాను ప్రపంచానికి దూరంగా పెంచాను. అరబ్బీ చదివించాను. ఖురాను మూడుసార్లు తిరగేసింది. దీన్‌కు సంబంధిం చిన ఫాతిహా ఇవ్వటం లాంటి పనులన్నీ నేర్చుకుంది. ఎంతో నాజూకు వస్తువును కాపాడినట్లు ఎవరికళ్ళు అమ్మాయిమీద పడకుండా ఎంతో కట్టుదిట్టంగా కాపాడుకొచ్చాను. నాధర్మం ప్రకారం నీ హవాలా చేస్తున్నాను. ఇకనుంచి అమ్మాయి సంరక్షణ బాధ్యత నీకు బదలాయిస్తున్నాను.' తండ్రి మాటల్ని గాని, సేరాలో ఏడుస్తున్న తనను గాని అతను పట్టించుకున్నట్లుగా కన్పించలేదు. 'రసం' సమయంలో మామగారు ఒప్పుకున్న లిస్టు ప్రకారం కానుకలు, సామానులు లారీలోకి ఎక్కుతున్నది లేనిది సూపర్‌వైజర్‌లా

# పునరపి జననం

జ్ఞాపకం సజీవ చేతనకు ప్రతీక!
ఒక సుగంధం ఒక సువాసన
జ్ఞాపకం ఒక భీభత్సం ఒక భయోత్పాదం
విశ్శబ్దంగా మెలికలు తిరిగిపోతూ
వణుకుపుట్టించే పాము
తెలియకుండా మెత్తగా కసుక్కున పొడిచే
మ్యూజియంలోని కంజర్

జ్ఞాపకం ఒక చల్లని మంచు స్పర్శ
ముసురు రోజుల్లో తెరపి ఇచ్చిన
నులి వెచ్చటి లేత ఎండ
మెదడు ఆర్కైవ్స్‌లో భద్రపర్చిన
పాత సినిమా జీవితపు రీలు!
పొరలు పొరలుగా పుటలు పుటలుగా
వెనక్కి వెనక్కి నడిచొచ్చి,
కూలబడిపోయే పిల్లలాట!!

జ్ఞాపకాల్లో విహరిస్తున్నప్పుడు
యవ్వనంలోంచి బాల్యంలోకి
నడుస్తున్నట్లుంటుంది
మృత్యువుకు దూరంగా అమరత్వంలోకి
తిరిగివస్తున్నట్లుంటుంది
జ్ఞాపకాలు లేకపోవడమంటే
మరణశాసనాన్ని శిరసావహించడమే
ప్రతి జ్ఞాపకం ఒక పుట్టుకలాగా




వృక్షానికి అన్నివైపులా విస్తరించిన కొమ్మల్లాగా
జీవితపు కొనసాగింపులాగా విస్తరణలాగా అనిపిస్తుంది
ఇప్పడీ గాలి పీల్చుకోవడం
పుట్టగానే మొదటిసారి పీల్చుకున్న ఊపిరిని
జ్ఞాపకం చేసుకోవడమే!

యదార్థపు భ్రమలా వాస్తవమైన కలలా
జీవితపు మిఠాయిని అంటిపెట్టుకుని వుండే
అతి పల్చటి వెండి పొర చాందీ... జ్ఞాపకం
జీవితపు విలువలకు మెరుగుపెట్టే పానగాయి
మనిషి మనసును ప్రక్షాళనం చేసిన జ్ఞాపకమే
పశ్చాత్తాపాన్ని ప్రసాదిస్తుంది
జ్ఞాపకం మనిషిని ఉన్నతుణ్ణి, మహోన్నతుణ్ణి చేస్తుంది
జ్ఞాపకాలు కలచివేయని బుద్ధుణ్ణి ఊహించగలమా?
జ్ఞాపకాన్ని గతం గతః అని వదిలేయలేము
జ్ఞాపకాన్ని మళ్ళీ మళ్ళీ జీవించాలనుకుంటాం
గతం లో రాలిన పూలను...
ఇప్పుడు రాలకముందే తెంపుకుని
వాసన చూడాలనుకుంటాం
గతంలో గ్రుచ్చుకున్న ముళ్ళను
ఇప్పుడు తెలివిగా తప్పించుకుని
పక్కకు నెట్టేయాలనుకుంటాం
గతం గతించి పోదు
ఒక జ్ఞాపకంగా స్మృతిపథంలో
ప్రతి క్షణం కొత్తగా ప్రారంభమౌతుంది

– డా॥ దేవరాజు మహారాజు.

చెక్ చేసుకుంటున్నాడు. నర్గీస్ తరవువాళ్ళు ఎంతో వినయంగా హమాలీల మాదిరి అన్నీ లారీలోకి సర్దుతున్నారు.

బాజా చప్పుడు దూరమై, బస్సు కదిలేసరికి ఆలోచనలకు అంతరాయం కల్గింది. నర్గీస్ కళ్ళు తెరచి బైటకు చూసింది. ఊరేగింపు బస్సును దాటింది. మంటరంగు సూర్యుడు బస్సుతో పాటు డాబాల వెనకెనుక దొంగలా నక్కినక్కి దాక్కుంటూనే నర్గీస్ బస్సుతోపాటు ప్రయాణం చేస్తున్నాడు. ఇప్పడొచ్చే పోచమ్మ మైదాన్‌కాకుండా, ఆపైవచ్చే మండి బజారు స్టేజిలో దిగాలి నర్గీస్ ఇంతలో కీచ్‌చ్.. మనే శబ్దంతో సడన్‌బ్రేక్ వేయగా ఒక్కసారిగా బస్సాగింది. ఒకళ్ళు మీద ఒకళ్ళు పడ్డారు. ఒకటే గోల గోల లొల్లిలొల్లి. 'యాక్సిడెంట్... యాక్సిడెంట్....' అనుకుంటూ అందరూ కిందికి దిగుతున్నారు. భార్యాభర్తలు, కూతురు, కొడుకు కాబోలు రక్తపు మడుగులో అచేతనంగా పడున్నారు. కొంచెం పక్కన స్కూటరు పడిపోయి ఉంది. నాలుగు లంచ్ బాక్సులు. రెండు స్కూలు బ్యాగులు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఎవరిదో మెదడు బైటబడి చిన్నగా కదుల్తుంది. జనం ఆగి ఒక్క నిమిషం చూసి అయ్యో అనుకుంటూనే ఉరుకులు పరుగుల మీద కదులుతున్నారు. నర్గీస్ చూడలేక ఇంటివైపు నడవ సాగింది. ఇంకొన్ని క్షణాల్లో చావబోతాడనగా తన భర్త తనతో మాట్లాడటానికి ప్రయత్నించినప్పటి దృశ్యం మనోఫలకంలో కదలాడింది.

'నర్గీస్! నన్ను క్షమించు. నిన్ను అన్యాయం చేసి పిరికి వాడిలా ఖుద్‌కుషీ చేసుకున్నాను. నీ ప్రాణానికి గంపెడు ఆడకూతుర్ల ఆలనా పాలనా, చదువులు, పెళ్ళిళ్ళు, పురుళ్ళు వదిలేసి బాధ్యతనుంచి పారిపోతున్నాను. నిన్ను మోసం చేసిపో....' నర్గీస్ దీర్ఘంగా నిట్టూర్చింది. మనస్సు శూన్యంతో నిండిపోయింది. విపరీతమైన కోపం–కసి– బాధ. ఎవరిమీదో ఎందుకో తెలియదు. తండ్రి భర్త కలసి తనను పరాన్నజీవిని చేసి, ఎందుకు పనికిరాకుండా చేసారు. వాళ్ళేమో చచ్చి బేఫికర్‌గా ఉన్నారు. తనకు మాత్రం పరేశాన్ జీవితం మిగిల్చారు.

రోజు రోజుకు అసహన అగ్ని పర్వతపు కుతకుత పెరుగుతూనే ఉన్నది. జీవిత సముద్రాన్ని ఈదటానికి, గాయాల్ని మాన్పటానికి ప్రతిక్షణం యుద్ధం చేయాల్సి వస్తున్నది. యుద్ధ జీవితం ఏదోఒక వ్యక్తరూపాన్ని తప్పక తీసుకువే తీరుతుంది.

రక్తం సూర్యుడు పశ్చిమ భూమిని చీల్చుకుని అగ్ని ప్రవేశం చేసినట్లుంది. భగ భగ మండే నర్గీస్ హృదయం మాదిరి నెత్తురలికినట్లున్న పశ్చిమాకాశం మొహరంనాటి గుండం మాదిరుంది.